అకాల వర్షంతో పంటలకు తీవ్ర నష్టం

బోథ్, అక్టోబర్ 21 : మండలంలోని పలు ప్రాంతాల్లో సోమవారం అకాల వర్షం కురిసింది. గంటపాటు కురిసిన వర్షంతో పొలాల్లో అక్కడక్కడ నీరు నిలిచిపోయింది. కోసిన సోయా మెదల్లు తడిచి ముద్దయ్యాయి. మార్కెట్ యార్డుకు సోయా విక్రయించేందుకు తెచ్చిన రైతులు అవస్థలు పడ్డారు. మరోవైపు పత్తి పంటకు తీవ్ర నష్టం చేకూర్చిందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వర్షం మూలంగా బోథ్– నిర్మల్ రహదారితో పాటు పలు చోట్ల నీరు నిలిచింది.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కోడి పిల్లలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో రవీందర్

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 21 : మహిళలు ఆర్థికంగా ఎదగాలని సిరికొండ ఎంపీడీవో రవీందర్ అన్నారు. సోమవారం సిరికొండలోని మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సంఘం సభ్యులకు కోడి పిల్లలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరేశ్, ఏపీఎం సంతోష్‌కుమార్, కార్యదర్శి అరుణ్, ఏపీఎం సీసీఎస్ సంతోష్, వీవో ఏఎస్, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ఇంద్రవెల్లి, అక్టోబర్ 21 : మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏఈ రోహిదాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ అధికారులు సుభాష్, లింగన్న, మెస్రం మానిక్‌రావ్ పాల్గొన్నారు.

మండల కార్యకర్తల సమావేశం

ఇంద్రవెల్లి, అక్టోబర్ 21: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, మాజీ ఎంపీపీ తుకారాం మాట్లాడుతూ మండల నాయకులతో పాటు గ్రామాల కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. అనంతరం ఎంపీ నగేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాజలింగు, ప్రధానకార్యదర్శి భీంరావ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దిలీప్‌మోరే, మహిళా మోర్చా మండలాధ్యక్షురాలు రాధిక, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ తుకారాం, నాయకులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

బోథ్, అక్టోబర్ 21: గుర్రాలతండా గ్రామానికి చెందిన జవహర్ సింగ్ ఇటీవల మృతి చెందాడు. సోమవారం జడ్పీఎస్ఎస్ 1991–92 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు కుటుంబ సభ్యులకు రూ.50 వేలు అందజేశారు. స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జవహర్ సింగ్ చిత్రపటం వద్ద నిశాళులర్పించారు. కార్యక్రమంలో స్నేహితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

సారంగాపూర్, అక్టోబర్ 21: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా పోతారెడ్డి, అహ్మద్ ముక్తర్‌లతో మార్కెట్ సెక్రటరీ దుముడ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, వైస్ చైర్మన్ శంకర్‌రెడ్డి, నాయకులు సురేందర్, భోజన్న, రాందాస్ పాల్గొన్నారు.

బాధితుడికి 40 గొర్రెలు అందజేత

సారంగాపూర్, అక్టోబర్ 21: రాంసింగ్‌తండాలోని రాథోడ్ ఇనేశ్ చెందిన 70 గొర్రెలు ఇటీవల పిడుగుపాటుకు మృతి చెందిన విషయం తెలిసిందే. వివిధ గ్రామాలకు చెందిన గ్రామస్తులు 40 గొర్రెలను బాధితుడు ఇనేశ్‌కు అందజేసి ఆదుకున్నారు. గొర్రెలను అందించిన గ్రామస్తులకు ఇనేశ్ కృతజ్ఞతలు తెలిపాడు. రాథోడ్ దత్తురాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

బొప్పారంను సందర్శించిన డీపీవో

సోన్, అక్టోబర్ 21: బొప్పారం గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద బొప్పారం గ్రామాన్ని ఎంపికైనందున రానున్న రెండు, మూడు రోజుల్లో సెంట్రల్ టీం రానున్నదని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామంలోని వీధులను పరిశుభ్రం చేయించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డీఎల్‌పీఓ రమేశ్, డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీవో కలీం, స్పెషల్ ఆఫీసర్లు ఉన్నారు.

విద్యార్థులు గైర్హాజరు కాకుండా చూడాలి

నార్నూర్, అక్టోబర్ 21 : పాఠశాలలో విద్యార్థులు గైర్హాజరు కాకుండా చూడాలని జీసీడీవో మెస్రం ఛాయ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంతో పాటు మాన్కాపూర్, జామాడ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలను సోమవారం సందర్శించారు. పాఠశాలల పరిసరాలు, తరగతి గదులు, వంట గదులు పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థుల గైర్హాజరుపై ఆరా తీశారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వందశాతం మంది విద్యార్థులుండేలా చూడాలన్నారు. ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం వచ్చేవిధంగా బోధిస్తూ, విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd Branch Bhainsa, Dist. Nirmal** agreed to accord Loan to **Borrower:** Pothanna Nyamathabad S/o. Sayanna, Age 49 Yrs, Occ: Business R/o. H.No.6-125, Siripalli 2 (V) Kubeer (M), Nirmal (Dist) mortgage of the schedule referred property of Pothanna Nyamathabad & Radha Nyamathabad (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.Hence this notice

SCHEDULE PROPERTY-A (Pothanna Nyamathabad)

That the Open Plot No.26 in Sy No.462/1 admeasuring 1440.00 Sq.feet equal to 160.00 Sq.Yds equal to 133.77 Sq.Mtrs situated at Pasli Village of Kubeer Mandal, Nirmal District, within the limits of Gram Panchayat Palsi, under the Jurisdiction of Regn.Sub Dist. Bhainsa Regn.Dist. Adilabad

Bounded as below: East: Plot No.15, **West:** 20' wide Road, **North:** 20' wide Road, **South:** Plot No.25

SCHEDULE PROPERTY-B (Radha Nyamathabad)

That the open plot No.15 in Sy No.462/1 admeasuring 1440.00 Sq.Feet equal to 160.00 Sq.Yds equal to 133.77 Sq.Mtrs situated at Pasli Village of Kubeer Mandal, Nirmal Distirct, within the limits of Gram Panchayat Palsi, under the jurisdiction of Regn.Sub Dist. Bhainsa Regn.Dist Adilabad.

Bounded as below: East: 20'wide Road, **West:** Plot No.26, **North:** 20'wide road, **South:** Plot No.16

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

బోథ్: బస్టాండ్‌లో మాట్లాడుతున్న సీఐ రమేశ్

ఎదులాపురం: నివాళులర్పిస్తున్న హిందూ ఉత్సవ సమితి సభ్యులు

ఉట్నూర్: ర్యాలీ తీస్తున్న పోలీసులు

పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

బోథ్, అక్టోబర్ 21 : విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని బోథ్ సీఐ రమేశ్ అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం బోథ్‌లో విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ప్రజా రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తిస్తారన్నారు. అనంతరం పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ట్రైనీ ఎస్ఐ మధుకృష్ణ, పోలీస్ సిబ్బంది, నాగ భూషణం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బోథ్, అక్టోబర్ 21: సొనాల వివేకానంద పాఠశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల గొప్పతనాన్ని వివరించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ మౌనం పాటించారు. కార్యక్రమంలో ఇస్తారి, శుద్ధోధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎదులాపురం, అక్టోబర్ 21 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్‌లోని పోలీస్ హెడ్ కార్వర్టర్స్‌లోని అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి , ఉపాధ్యక్షులు రవీందర్, నర్సోజీ , కార్యనిర్వాహక అధ్యక్షుడు రవీందర్, సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి సంజీవ్, రాజు, సుభాష్, సత్యం, వేణు పాల్గొన్నారు. అలాగే మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొప్పుల రమేశ్, గౌరవాధ్యక్షుడు మల్లన్న, అసోసియేట్ అధ్యక్షులు రాఘవేంద్ర, రఘు, ఉపాధ్యక్షుడు సుభాష్ పాల్గొన్నారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మావల మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేశ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: కొవ్వొత్తులతో పోలీసులు, ప్రజలు

ప్రజల కోసమే పోలీసులు

ఉట్నూర్, అక్టోబర్ 21: ప్రజల సంక్షేమం కోసం పోలీసులు ఉన్నారని ఉట్నూర్ డీఎస్పీ నగేందర్ గౌడ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉట్నూర్‌లోని పోలీస్ స్టేషన్‌లో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అలాగే పట్టణంలో వినాయక్ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కవాత్ నిర్వహించారు. ఈ కవాత్‌లో ఉట్నూర్ ఎస్ఐ మనోహర్, ఇంద్రవెల్లి ఎస్ఐ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్: అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ గంగారెడ్డి

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 21 : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఖానాపూర్‌లోని సర్కిల్ కార్యాలయంలో అమరవీరుల స్తూపం వద్ద సిబ్బందితో కలిసి నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐ సైదరావు, ఎస్ఐలు రాహుల్ గైక్వాడ్, ఆర్ శంకర్, కృష్ణసాగర్ రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

ఇంద్రవెల్లి, అక్టోబర్ 21: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇంద్రవెల్లిలో జిల్లా పరిషత్ పాఠశాల నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ఎస్ఐ సునీల్, పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

తలమడుగు: బతుకమ్మను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు

బేల, అక్టోబర్ 21: బేలలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. పలు కాలనీల నుంచి మహిళలు రంగురంగు పూలతో బతుకమ్మను తయారు చేసి ఉత్సాహంగా ఆడిపాడారు. ప్రతిభ కనబర్చిన మహిళ గ్రూపులకు బహుమతి అందజేశారు. మొదటి బహుమతి ఇంద్రనగర్ కాలనీ జై మాతది గ్రూపుకు రూ.5 వేలు, రెండో బహుమతి సార్వజనిక్ శారద మండల్ రూ.3వేలు, మూడో బహుమతి వైష్ణవి శారద మండల్‌కు రూ.2 వేలు అందజేశారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు శర్మ, నిర్వాహకులు, బజరంగ్ దళ్ మండలాధ్యక్షుడు ఆకాశ్ అగర్కార్, జిల్లా అధ్యక్షుడు సంతోష్, ఎస్ఐ రాధిక, ట్రైనీ ఎస్ఐ పూజ, బజరంగ్ దళ్ మండల ఉపాధ్యక్షుడు ప్రీతమ్ పాల్గొన్నారు.

తాంసి(భీంపూర్)/తలమడుగు, అక్టోబర్ 21: భీంపూర్ మండలం కరంజి(టీ), గుబిడి, నిపాని, పిప్పల్‌కోటి గ్రామాల్లో, తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో బతుకమ్మ సంబురాలు సోమవారం ముగిశాయి. అనంతరం పెన్‌గంగలో, వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 21 : అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ డ్రైవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోజువారిగా ఓటరు జాబితాలో నమోదు చేసుకుంటున్న వారి వివరాలు ఏమైనా కారణాల చేత ఓటరు జాబితాలో పేరును తిరస్కరించినట్లయితే వాటి వివరాలను తమకు అందజేయాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, డీఆర్వో భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, డీఆర్వో విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్టీల్ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నార్నూర్, అక్టోబర్ 21 : జై భవాని స్టీల్ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జాడి రాజలింగం, ఎంపీడీవో జవహర్‌లాల్ అన్నారు. పేదరిక నిర్మూలన సంస్థ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు తాడిహత్నూర్ శాఖ సౌజన్యంతో శ్రీ రామ గ్రామైక్య సంఘం దేవాపటార్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భవానిగూడలో ఏర్పాటు చేసిన జై భవాని స్టీల్ బ్యాంకును అధికారులు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం మైస రమేశ్, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ అధికారి సునీల్, సీసీ రాథోడ్ సంతోష్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కంది పంట క్షేత్ర పరిశీలన

తలమడుగు, అక్టోబర్ 21: దేవాపూర్, భరంపూర్, పల్సి(బీ) గ్రామాల్లో ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు క్షేత్ర పర్యటన నిర్వహించారు. రైతులు సాగు చేస్తున్న కంది, పత్తి, ఆయిల్ ఫాం పంటలను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజశేఖర్, డాక్టర్ ఎం సునీల్, డాక్టర్ జీ శివచరణ్, ఎస్ఆర్ఎఫ్ జీ అనిల్ పాల్గొన్నారు.

పరామర్శ

గుడిహత్నూర్, అక్టోబర్ 21 : గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామానికి చెందిన విలేకరి మురళి అన్నయ్య ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం రాత్రి వారి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. ఆయన వెంటా ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు జాదవ్ భీంరావ్ ఉన్నారు.

ప్రాసీడింగ్ పత్రాలు అందజేత

భైంసాటౌన్, అక్టోబర్ 21 : నర్సాపూర్(జీ) మండలం చాక్‌పెల్లి గ్రామంలో గల ఈద్గా ప్రహరీ నిర్మాణానికి రూ.లక్షా 50 వేలు, బూర్గుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.లక్షా 50 వేలు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. వాటికి సంబంధించిన ప్రాసీడింగ్ పత్రాలను మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సోమవారం దేగాంలోని ఆయన నివాసంలో గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మాక్పుల్, ప్రవీణ్, భూమేశ్, సాయిలు పాల్గొన్నారు.

ప్రజావాణి

కుంటాల, అక్టోబర్ 21 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఒకే ఒక ఫిర్యాదు అందినట్టు తహసీల్దార్ ఎజాజ్ ఖాన్ తెలిపారు. కుంటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్రంలో గెస్ట్ లెక్చరర్‌గా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఒక వ్యక్తి అర్జీని అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీ

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 18: ఖానాపూర్ మండలం మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం నిర్మల్ జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు రాస్తున్న ఎస్ఏ–1 పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. పాఠశాల గదులలో తిరిగారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు గంగాధర్, శంకర్, శేఖర్, శ్రీనివాస్, అంజయ్య, షేక్ ఇమ్రాన్ ఉన్నారు.

ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు

ఎదులాపురం, అక్టోబర్ 21 : ఆదిలాబాద్‌లోని భుక్తాపూర్ సమీపంలో యూటర్న్ వద్ద ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు సాయిని గంగన్నకు గాయాలయ్యాయి. టూ టౌన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విష్ణుప్రకాశ్ తెలిపారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

కరపత్రాలు పంచిపెడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎదులాపురం, అక్టోబర్ 21 : ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో 13 పథకాలతో పాటు డిక్లరేషన్ పేరిట ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జిగిరి నారాయణ డిమాండ్ చేశారు. ఈ నెల 24వ తేదీన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనున్న సభను జయప్రదం చేయాలని శ్రేణులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం ఆదిలాబాద్‌లోని పలు వార్డుల్లో బహిరంగ సభకు తరలిరావాలని ప్రజలను కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసినది పైన జరుగుతున్న అవినీతిని అడిగినందుకు కేటీఆర్‌పైన రేవంత్ రెడ్డి ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయిస్తారా అని ప్రశ్నించారు. ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా యాసంగి నుంచి అమలు చేస్తామని చెబుతూ వానకాలం పంట ఎగబెట్టినందుకు బేలా నిర్వహించిన నిరసనలో సీఎం, మంత్రి తుమ్మల ఫ్లెక్సీ దహనం చేసినందుకు మాజీమంత్రి జోగు రామన్నతో పాటు ఆరుగురిపైన కేసు నమోదు చేయడానికి పోలీసులు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారాని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పోరుడు తన హక్కుల కోసం నిరసన చెప్పే హక్కు, అధికారం రాజ్యాంగం కల్పించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, కార్తీక్, అరవింద్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు 25కు వాయిదా

ఎదులాపురం, అక్టోబర్ 21 : ఈ నెల 23 నుంచి ప్రారంభంకానున్న పత్తి కొనుగోలును ఈ నెల 25వ తేదీకి వాయిదా వేసినట్లు ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సోమవారం ఆదిలాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం మార్కెట్‌లో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. మార్కెటింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 25కు వాయిదా వేశామని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల ఫోరం కమిటీ ఎన్నిక

ఎదులాపురం, అక్టోబర్ 21 : పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ఎన్నికలు సోమవారం ఆదిలాబాద్ టీఎన్జీవోస్ సంఘ భవనంలో నిర్వహించారు పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడిగా జొన్నల్లి సంజీవ్ రావ్, కార్యదర్శిగా బొర్లకుంట దుర్గయ్య , సహాయ అధ్యక్షులుగా వీ సూర్యప్రకాశ్, ఖదీర్ అహ్మద్, రాఖీ, జాయింట్ సెక్రటరీగా చిక్కల గంగన్న, బీ మల్లేశ్, ఇప్ప నర్సారెడ్డి, నసీమా, కోశాధికారిగా ఇజ్జగిరి రాందాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జీ సత్యనారాయణ , రౌతు దేవేందర్, కార్యనిర్వాహక సభ్యులుగా జాదవ్ అశోక్ కుమార్, తాలిబ్, నైమతుల్ల ఖాన్, గజనన్, స్వప్న నాయక్ ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, నవీన్ కుమార్ నియామక పత్రాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్టేట్ స్పోర్ట్స్ సమీట్‌కు ఏర్పాట్లు చేయండి

ఉట్నూర్, అక్టోబర్ 21: ఉట్నూర్‌లో నవంబర్ 5 నుంచి నిర్వహించనున్న స్టేట్ లెవల్ స్పోర్ట్స్‌మీట్‌కు అధికారులు ఏర్పాట్లు చేయాలని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. సోమవారం ఉట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడలకు వచ్చే విద్యార్థులకు నీటి, మరుగుదొడ్లు, భోజన, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఏపీవో వసంత్‌రావ్, ఈఈ భీంరావ్, ఉమ్మడి జిల్లాలోని డీటీడీవోలు, ఏటీడీవోలు, ఏసీఎంవోలు, స్పోర్ట్స్ అధికారులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 21 : నిర్మల్‌లో అయ్యప్ప మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఆ సంఘం అధ్యక్షుడిగా నాలం మదన్ మోహన్, గౌరవాధ్యక్షుడిగా కిషన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గంగాప్రసాద్, మధుకర్, కోశాధికారిగా సాయినాథ్, నిర్వహణ కార్యదర్శిగా గణేశ్ ఎన్నికయ్యారు.

నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 21: రైతులు యాసంగి సీజన్‌లో వేసే గోధుమ విత్తనాలను నాణ్యమైనవి ఎంపిక చేసుకోవాలి రైతు ఉత్పత్తిదారుల సంస్థ సీఈవో కాంబ్లే ప్రజ్ఞశీల్ అన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే టీఎస్ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడి ఇచ్చే, నీటి ఎద్దడిని తట్టుకునే విత్తనాలను ఎంపిక చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం జేజీ 11, జాకి 9218, బీహెచ్‌యూ 31 రకాలు మండల సమాఖ్య కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9110395366, 9676727274 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.

బోథ్‌లో నిలిచిన విద్యుత్ సరఫరా

బోథ్, అక్టోబర్ 21: బోథ్ సబ్ స్టేషన్ పరిధిలోని ఎల్‌వీ బ్రేకర్‌లో ట్రిపింగ్ కాయల్ కాలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు బోథ్ పట్టణం, రూరల్, మర్లపెల్లి, పట్నాపూర్ ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు సరఫరా ఆగిపోయింది. సమాచారం అందుకున్న ఆదిలాబాద్ ఎంఆర్టీ ఏఈ బృందం ఆధ్వర్యంలో సిబ్బంది బోథ్‌కు చేరుకున్నారు. ఎల్‌వీ బ్రేకర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని సరి చేయడంతో ఆరు గంటల ప్రాంతంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. కాగా బోథ్ పట్టణ పరిధిలో తరచు విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతుండడంతో వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సరఫరాలో అంతరాయం కల్గకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి

దస్తురాబాద్(కడెం), అక్టోబర్ 21 : కడెం మండలం ధర్మాజీపేట గ్రామ శివారులోని సర్వే నంబర్ 214/57, 29లో గల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని సోమవారం ఆ గ్రామ రైతులు, నాయకులు తహసీల్ కార్యాలయ